వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## రాజంపేట క్రిస్మస్ వేడుకల్లో జనసేన నేత శ్రీనివాస రాజు




## జగన్ పాలనలో
# సంక్షేమ విప్లవం..

**- పేదల జెండా.. అజెండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయే**
**- జగన్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**- ఈ నెల 28న రాయచోటిలో జగనన్న బీసీ సాధికార బస్ యాత్రను జయప్రదం చేయాలి**
**- చిన్నమండెం వైసీపీ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**

రాయచోటి రూరల్, డిసెంబరు 25, ప్రభాతవార్త: వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా సీఎం పనిచేస్తున్నారన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని దశరథ రామిరెడ్డి కళ్యాణమండపంలో జరిగిన చిన్నమండెం మండల వైసీపీ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ దేవానందరెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలను ఓట్లు అడిగే హక్కు వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ఉందని సీఎం జగన్ చేసిన అభివృద్ధి అందుకు కారణమన్నారు. ఎంతో కాలం నుంచి తమ కుటుంబాన్ని నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తున్నారని వారి మేలు మరువలేమని ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ప్రజలకు తోడుగా నిలుస్తున్నామన్నారు. అలాగే నియోజకవర్గలో ప్రతి చెరువును కృష్ణా జలాలతో నింపాలన్నదే తన కల అని తెలిపారు. జగన్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం, లబ్ధి..అర్హతే ఆధారంగా ప్రతి గడపకు సంక్షేమ పథకాలను సీఎం జగన్ అందించారన్నారు. రెండేళ్ల కరోనాతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని నిలువుదల చేయకుండా చెప్పిన సమయానికి ముందుగానే సీఎం జగన్ అందించడం ఒక చరిత్ర అన్నారు. చరిత్రలో గుర్తుండిపోయేలా పట్టణంలో శాశ్వత అభివృద్ధి పనులకు భూ కేటాయింపులు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే జనవరి 1వ తేదీ నుంచి వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు రూ.3వేలు పింఛను ఇవ్వడం జరుగుతుందన్నారు. రూ.12కోట్లను ఒక నెలకు రాయచోటి నియోజకవర్గంలోనే పెన్షన్ల కోసం ప్రభుత్వం వ్యయం చేస్తోందన్నారు. పేదల సొంతింటి కలను నిజం చేసిన సీఎం జగన్‌ను కొనియాడారు. ఆరోగ్యశ్రీ అతి పెద్ద మైలు రాయి అని రూ.25లక్షల వరకు ఉచిత వైద్యం అందించడం గొప్ప పరిణామమన్నారు. అలాగే ఈ నెల 28న రాయచోటిలో జగనన్న బీసీ సాధికార బస్ యాత్రను జయప్రదం చేయాలని సంబేపల్లె మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి కావడం ఒక వరమని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, వైసీపీ నాకులు రంగారెడ్డి, బాబురెడ్డి, వైస్ఎంపీపీ ఎజాస్ అలీఖాన్, కురబల కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, జేసీ ఎస్ మండల కన్వీనర్ చుక్కా అంజనప్ప, ఎంపీటీసీలు రమేష్, శ్యాం, రమణ, రెడ్డప్ప, వెంకటప్ప నాయుడు, సర్పంచులు నజీర్ అహ్మద్, లోకేశ్వర్‌రెడ్డి, ముసల్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, అఫ్రోజ్, దామోదర్, సుధాకర్, మాజీ సర్పంచ్ అమ్మాజీ, మాజీ ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లూరు రెడ్డి వరప్రసాద్, నాయకులు ఖదీర్, భూషణ్‌రెడ్డి, ధనుష్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, శివారెడ్డి, నాగశేషారెడ్డి, సాయిఫిర్, ఫయాజ్, శ్రీను, రామాంజులురెడ్డి, రామిరెడ్డి, సీతాపతిరెడ్డి, ఆనంద్, సుధాకర్, భాస్కర్, ముసల్‌రెడ్డి, సుదర్శన్‌బాబు, చంద్రారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామాంజులురెడ్డి, జేసీబీ శేఖర్, శంకర్‌రెడ్డి, పార్టీ నాయకులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య రామమందిర అక్షింతల శోభాయాత్ర

:కోలాటం ,రామనామంతో సాగిన శోభాయాత్ర :

పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళల

# క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న సీఎం జగన్



## - జిల్లాలో ముగిసిన మూడురోజుల సీఎం పర్యటన

పులివెందుల, డిసెంబర్ 25, ప్రభాతవార్త ః పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో సోమవారం ఉదయం క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా మూడోరోజు సోమవారం ఇడుపులపాయ ఎస్టేట్ నుండి హెలికాప్టర్ ద్వారా సీఎం జగన్ పులివెందుల చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద నుండి రోడ్డుమార్గం ద్వారా పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వాహనంలో నుండి చూస్తూ పట్టణ ప్రధాన రహదారి మీదుగా సీఎస్ఐ చర్చి వరకు చేరుకున్నారు. అనంతరం చర్చిలో జరిగిన సామూహిక ప్రార్థనా కూటముల్లో సీఎం జగన్, తల్లి విజయమ్మ, సతీమణి వైఎస్ భారతి, వైఎస్ ప్రకాష్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తదితర కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. క్రిస్మస్ పర్వదిన ఆవశ్యకత గురించి ఫాస్టర్ వివరించారు. అనంతరం తల్లి విజయమ్మతో కలిసి సీఎం జగన్ కేకు కట్ చేసి ఇరువురు తినిపించుకున్నారు. తల్లి విజయమ్మ కుమారుడు జగన్‌మోహన్‌రెడ్డికి ముద్దుపెట్టి ఆశీర్వదించారు. అనంతరం నూతన సంవత్సరానికి సంబంధించిన క్యాలెండరును సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు సత్యపథంవైపు నడవాలని, ఆ కరుణామయుడి ఆశీస్సులు అందరికీ అందాలని ఆకాంక్షించారు. అక్కడున్న క్రైస్తవ మతస్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి నుండి రోడ్డుమార్గాన అహోబిళాపురం గాయత్రికాలనీలో ఉన్న వైకాపా నాయకుడు నల్లచెరువుపల్లె రవీంద్రారెడ్డి ఇంటికి సీఎం వెళ్లారు. ఇటీవల వివాహం జరిగిన రవీంద్రారెడ్డి కుమారుడు జయమంజరేకర్‌రెడ్డి, కోడలు రేణుకారెడ్డిలను సీఎం ఆశీర్వదించారు. అక్కడ నుండి హెలిప్యాడ్‌కు చేరుకుని హెలికాప్టర్‌లో మైదుకూరుకు బయలుదేరి వెళ్లారు. అక్కడ వివాహ వేడుకలో సీఎం పాల్గొని కడప ఎయిర్‌పోర్టుకు వెళ్లి ప్రత్యేక విమానం ద్వారా విజయవాడకు బయలుదేరి వెళ్లారు. దీంతో జిల్లాలో మూడురోజుల సీఎం జగన్ పర్యటన విజయవంతంగా ముగిసింది. చర్చిలో పాల్గొన్న వారిలో ఇన్‌ఛార్జిమంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జడ్పీ ఛైర్మన్ ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబు, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. - ఘనంగా వీడ్కోలు పలికిన అధికారులు ః సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మూడురోజుల పర్యటన చివరిరోజు సోమవారం సీఎస్ఐ చర్చి నందు క్రిస్మస్ ప్రార్థనలు ముగించుకుని బాకరాపురం హెలిప్యాడ్‌కు చేరుకున్న అనంతరం స్థానిక నాయకులతో కాసేపు సీఎం జగన్ మాట్లాడారు. ఎంపిక చేసిన నాయకుల నుండి సీఎం అర్జీలు స్వీకరించారు. అనంతరం హెలిప్యాడ్ ద్వారా బయలుదేరిన సీఎం జగన్‌కు మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, ఎస్.పి.సిద్ధార్థ్‌కౌశల్, ఆర్డీవో వెంకటేశులు, తదితరులు వీడ్కోలు పలికారు.






## అధిక రేట్లుకు విక్రయించు
# అక్రమ నిర్మాణాలకు సహకరించు?

**అక్రమ కట్టడాలు నిర్మించుకో--ఆపై అడ్డూ తొలగించుకో.**
**ఇది రెవెన్యూ,ఆర్ అండ్ బి అధికారులు అక్రమార్కులకు ఇచ్చే అండ**





రాజంపేట,డిసెంబర్ 25,ప్రభాతవార్త: రహదారుల పక్కనున్న రోడ్డు పోరంబోకు స్థలాలు విచ్చలవిడిగా ఆక్రమణలకు గురవుతు న్నాయి.ఆర్ అండ్ బి.స్థలాలను అధిక రెట్లకు,విక్రయించు,ఆక్రమణ దారులకు సహకరించు అన్న చందంగా,అధికారుల తీరు ఉన్నట్లు తెలుస్తోంది. ఆక్రమణ దారులు ఒడ్డు స్థలాల్లోకి అక్రమ నిర్మాణాలు కట్టుకుని ఎన్నో ఏళ్లుగా పెంచిన రోడ్లకి ఇరువైపులా ఉన్న చెట్లను

ఆపై తొలగించడానికి ఎలాంటి అనుమతి లేకుండానే అక్రమంగా నరికి వేస్తున్నట్లు తెలుస్తుంది.ఈ అక్రమ కట్టడాలకు రెవెన్యూ అధికారులు బోగస్ పత్రాలు ఇచ్చి నిర్మాణాలకు అడ్డు అనే నెపంతో వాటిని అనుమతి లేకుండా తొలగించేందుకు ఆర్ అండ్ బి శాఖ అధికారులు సహకరిస్తున్నట్లు తెలుస్తోంది.దీంతో ఏమాత్రం అక్రమదారులు వెనుకాడనట్లు తెలుస్తుంది.ఎన్నో ఏళ్లుగా రోడ్ల వెంబడి చెట్టు పెంచిన ఆర్ అండ్ బి శాఖల అధికారుల కళ్ళ ఎదుటే ఆక్రమణదారులు చెట్లను అడ్డంగా నరుకుతున్నా చూసి చూడనట్లు వ్యవహరించడం చూస్తుంటే వీరికి వాటి వలన ఆక్రమణల దారుల ద్వారా అందిన అవినీతి లంచం ఎంత అన్నది వీటిని చూస్తేనే తెలుస్తోంది.రోడ్డు పోరంబోకు స్థలాలు ఆక్రమణకు గురవుతుంటే వాటి పట్ల చర్యలు తీసుకోవాల్సిన ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది.ఇదే అదునుగా ఆక్రమణదారులు రోడ్డు వైపు ఇల్లు ఉండేందుకు వారు రెవిన్యూ శాఖలో కావల్సినంత ముడుపులు ఇచ్చి ఆ స్థలాలను హక్కు పొందే నకిలీ పత్రాలను కూడా తెచ్చుకుంటున్నట్లు తెలుస్తుంది.ప్రభుత్వ రోడ్డు స్థలాలు కూడదు.అలావటివి రెవెన్యూ అధికారులు దృష్టికి వస్తే వెంటనే రద్దు చేయాలి.అలాంటి అధికారులే ఇలాంటి స్థలాలకు,పత్రాలిచ్చి సహకరించడం,చూస్తుంటే కంచే చేను ను మేసిన చందంగా ఉంది.వీటి ద్వారా అక్రమ నిర్మాణాలు కూడా రోడ్డు పక్కనే ఎంతో కాలం నుంచి ఎండిన చెట్లు ప్రమాద సూచికలను అడ్డగోలుగా అనుమతి పత్రాలు అనుమతి ఇచ్చి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నట్లు తెలుస్తుంది.వివరాల్లోకి వెళితే ఒంటిమిట్ట మొదలకొని కుక్కల దొడ్డి వరకు ఎటువైపు రోడ్లు ఉన్న రోడ్డు పక్కన ఉన్న రోడ్డు స్థలాలు ఆక్రమణకు గురై అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి.కడప చెన్నై ప్రధాన రహదారి పక్కన అయితే ఈ స్థలాలను కొంతమంది ఆక్రమించి లక్షలాది రూపాయలకు విక్రయించినట్లు కూడా తెలుస్తుంది.ప్రస్తుతం ఈ రోడ్డుకు ఫోర్ వే సర్వే కూడా కొన్ని దఫాలు జరిగింది అయితే రాజంపేట,కోడూరు,నందలూరు వంటి పట్టణాలలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న రోడ్డు స్థలాన్ని ఆక్రమించిన నిర్మాణాలను కూలదోస్తున్న మరోవైపు ఈ రోడ్డుకు ఇరువైపులా మూరడు స్థలం కూడా ఉంచకుండా వ్యాపార పరమైన కట్టడాలు నివాసాలకు ఉపయోగపడే పక్కా నిర్మాణాలే నిర్మిస్తున్నారు.చెట్లును కొట్టడం ఒక ఎత్తు అయితే ఈ ఆక్రమణ స్థలాలను ఆక్రమించి అన్ని విధాల పలుకుబడి ఉన్నవారు అక్రమంగా అక్రమ కట్టడాలు నిర్మిస్తే మరో రకంగా పలుకబడి ఉన్నవారు ఈ రోడ్డు పక్కనున్న ప్రభుత్వ స్థలాలనే తమవేనంటూ అక్షలాది రూపాయలకు విక్రయించి పబ్బం గడుపుకుంటున్నట్లు తెలుస్తుంది.ఈ విషయమై ఆర్ అండ్ బి శాఖ వారిని వివరణ కోరగా రెవెన్యూ శాఖ వారు తమకు సర్వేలు చేసి రోడ్డు స్థలాన్ని చూపలేదని అంటున్నారు.ఇదే విషయమై రెవిన్యూ శాఖను వివరణ కోరగా ఆర్ అండ్ బి స్థలాలు ఆశ్రమణలకు గురై అధిక రేట్లకు విక్రయిస్తుంటే వాటిని కాపాడుకునేందుకు ఆ శాఖ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడమే కాకుండా తమకు ఎలాంటి సర్వేలు చేయమని కోరిన దాఖలాలు లేవన్నారు.ఈ రెండు శాఖలు ఒకరిపై ఒకరు నెపాలు మోపుకుంటూ,వీరికను సన్నల్లోనే కబ్జాదారులకు సహకరించి అక్రమ నిర్మాణాలకు తమ వంతు లో లోపలే సహకరిస్తున్నట్లు ఈ రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమ నిర్మాణాలే నిదర్శనంగా చెప్పుకోవచ్చు

# రైతు బాంధవుడు బిజివేముల వీరారెడ్డి

**: నమ్ముకున్న కార్యకర్తల కోసం వెన్నంటి ఉన్న నాయకుడు**
**: ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసిన వీరారెడ్డి**
**:విలువలతో కూడిన రాజకీయాలకు ప్రాధాన్యత:**
**మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత**

బద్వేలు, డిసెంబరు 25 ప్రభాతవార్త : రైతుబాంధవుడుగా విద్యాదాతగా ఈ ప్రాంత అభివృద్ధికోసంఅహర్నిషలుపాటుపడిన నాయకుల ౦, దివంగత మాజీ మంత్రి వర్యులు వారి కుమా రై, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ , మనవడు యు













వనేత, ఎస్‌బీవీఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రితేష్‌రెడ్డి అన్నారు. బిజివేముల వీరారెడ్డి 23వ వర్ధంతి సందర్భగా ఎస్‌బీవీఆర్ కళాశాల ప్రాంగణంలో వీరారెడ్డి ఘాట్ వద్ద విజయమ్మ భర్త రవికుమార్‌రెడ్డి, రితేష్‌రెడ్డి సతీమణి లీలా కైవల్యారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం నాలుగురోడ్ల కూడలిలో ఉన్నవీరారెడ్డి కాంస్య విగ్రహానికి నాయకులు, కార్యకర్తల సమక్షంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవకే జీవితాన్ని అంకితం చేసి ప్రజల మన్ననలు పొందిన నేత వీరారెడ్డి అన్నారు. వారి అడుగు జాడలలో నడుస్తూ వారు వేసిన బాటలతో రాజకీయాలు సాగిస్తూ ప్రజలకోసమే పాటు పడుతున్నామన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేసి ప్రజా జీవితానికి అంకితమై ప్రజలకోసమే త్యాగం చేస్తూ ఈ ప్రాంత రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకుని తెలుగుగంగ కోసం తనవంతు కృషిచేశారన్నారు. నేడు వీరారెడ్డి సేవలను మరువకుండా ఉండేలా ఆయన పేరిట అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.ఈ ప్రాంతంలో నిరుపేదలు ఎక్కువగా ఉన్నందున వారికి విద్యాబోధనలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఎస్‌బీవీఆర్ విద్యాసంస్థలు నెలకొల్పి ఎంతోమందికి విద్యాదాతగా నిలిచారన్నారు. అనంతరం నెల్లూరు జిల్లా ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ వీరారెడ్డి నిబద్ధత గల వ్యక్తి అని ఎన్‌టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మంత్రిగా సేవలందించి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడిన నాయకుడు వీరారెడ్డి అని కొనియాడారు. ఆనాటి రాజకీయాలు వేరని, నేటి రాజకీయాలు కక్షపూరితంగా మారాయని, విలువలతో కూడిన రాజకీయాలు అప్పట్లో వీరారెడ్డితో పాటు నాయకులు చేసేవారని ఇప్పుడు మోస పూరిత, వంచనకు గురిచేసే నాయకత్వాలు నచ్చకపోతే ఇబ్బందులు పెట్టి ఎంతవరకైనా తీసుకెళ్లే రాజకీయాలు చేస్తున్నారన్నారు. 2024 ఎన్నికలలో రాష్టంలో టీడీపీ జెండా ఎగురవేస్తామన్నారు. కడపజిల్లాలో తెలుగుదేశం హవా చాటుతామని, సమిష్టిగా కషిచేయాలని నాయకులు, కార్యకర్తలు పిలుపునిచ్చారు. పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, పార్లమెంటు అధ్యక్షులు లింగారెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు, పుత్తా నరసింహారెడ్డి లు మాట్లాడుతూ వీరారెడ్డి అంటేనే రాజకీయాలలో ఒక చలనం ఏర్పడేదని, మాట చెబితే మడమ తిప్పకుండా ఇచ్చిన మాటకోసం కట్టుబడి ప్రజల పక్షాన నిలబడిన వ్యక్తులు ఆనాటి రాజకీయ నాయకులు అన్నారు. జిల్లాలో మంచి పేరుతెచ్చుకుని రాష్ట్ర రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి రవిచంద్ర, పుత్తా చైతన్యరెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, అలంఖాన్ పల్లె లక్ష్మిరెడ్డి, అమీర్ బాబు, రోశన్న, సూర్యనారాయణరెడ్డి, సాధనకారి రంతు, జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్, భూపేష్ రెడ్డి, ఉక్కు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి , బాలిశెట్టి హరిప్రసాద్, బసివిరమేష్, నరసింహనాయుడు, కొంకుల రాంబాబు, వెంగళరెడ్డి, పార్థసారథి, ప్రసాద్‌రెడ్డి, జయరామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రామిరెడ్డి, ఝాన్సీ, క్రిష్ణారెడ్డి, కాంట్రాక్టర్ జోగ్గారిపల్లె శ్రీనివాసులరెడ్డి, బిగ్‌బాస్, ఎస్.ఎం.బాష, ఈగ సుబ్బారెడ్డి, జహంగీర్ బాష, ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెను చంద్రబాబుకు కానుకగా ఇస్తా

**- జేసీఆర్‌కు మహిళలు కర్పూర హారతులు, నీరాజనాలు**

**- టీడీపీ ఘన విజయమే నా ధ్యేయం- నాయకుడు దాసిరిపల్లి జయచంద్రారెడ్డి**

బి.కొత్తకోట, డిసెంబరు 25, ప్రభాతవార్త: తంబళ్లపల్లె నియోజకవర్గంలో అందరి సహకారంతో తెదేపా ఘన విజయం సాధించి మా నాయకుడు చంద్రబాబుకు తంబళ్లపల్లెను కానుకగా ఇస్తానని టీడీపీ నాయకుడు ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆయన బూచిపల్లిలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో తన సహధర్మచారిని కల్పన, టీడీపీ నాయకులతో కలిసి పూజలు నిర్వహించి తెదేపా విజయభేరి ఎన్నికల ప్రచార యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయనకు వందలాదిగా ప్రజలు అడుగడుగునా స్వాగతం పలికారు. గ్రామ నరగామాన మహిళలు పెద్దఎతునతన కర్పూర హారతులు పట్టడానికి పోటీ పడ్డారు. అనంతరం తెదేపా నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు, లోకేష్ నాయకత్వాలు వర్దిల్లాలి, జయ చంద్రారెడ్డి నాయకత్వం వర్దిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు.. ఈ కార్యక్రమంలో మర్కిరి ఆంజనేయరెడ్డి, మస్తాన్‌రెడ్డి, మాజీ సర్పంచులు మస్తాన్‌రెడ్డి, కేశవ, కిట్టన్న, రాజన్న, రమేష్, పట్టా చంద్రమోహన్‌రెడ్డి, బీరంగి సుబ్బన్న, డాబా రామ్మోహన్, శంకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శంకర, భాస్కర్, మల్‌రెడ్డి, మంజునాథ్, రాజశేఖర్‌రెడ్డి, ఆలయ అర్చకులు పద్మనాభస్వామి, బూర్లపల్లి మాధవరెడ్డి, ఎంఎస్ భయ్యారెడ్డి, చిటికి శివారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు దర్గా ఆశ్రమంలో దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు

రామాపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త: మండలంలోని శ్రీ దర్గా దర్బార్ సాయి నగరంలో మంగళవారం ఉదయం శ్రీదత్తాత్రేయ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దర్గా స్వామి కార్యనిర్వాహకులు సత్యమయ్య, శంకర్‌స్వాములు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 10.30 గంటలకు పంచామృతాభిషేకాలు, పూజలు, 1కి నారాయణ స్వామి సేవా కార్యక్రమాలు అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంత్రం దర్గా నందు ఖాదర్ వల్లీ బాబా సాహెబ్ జెండా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం రాత్రి 7 గంటలకు శ్రీ దర్గా సాయిని పల్లకి ఉత్సవాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రజలు భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## మరుగున పడుతున్న ప్రాచీన కళలు

కడప వైద్యవిభాగం, డిసెంబరు 25, ప్రభాతవార్త: నానాటికి మరుగున పడుతున్న ప్రాచీన కళలను వెలుగులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో కడప రెడ్డి సేవా సమితి వారు సంక్రాంతి సంబరాలు గ్రామీణ క్రీడలు, కళలు పేరుతో అధ్యక్షులు నాగిరెడ్డి, లెక్కల కొండారెడ్డి, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో శివశివాని స్కూలు ప్రాంగణంలో 3వ రోజు సోమవారం కర్రసాము, టగ్‌ఆఫ్ వార్ నిర్వహించారు. కర్రసాములో 24 మంది, టగ్‌ఆఫ్ వార్‌లో 7 మంది పురుషులు, 8 మంది మహిళలు పాల్గొన్నారు. విజేతలకు నగదు బహుమతి నిర్వాహకులు అందేశారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా మనోహర్, శివారెడ్డి, గణేష్, జయచంద్ర, వెంకటేశ్వరరావులు వ్యవహరించారు. డా.కె.రామసుబ్బారెడ్డి వ్యాఖ్యానం అలరించింది. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి కార్యవర్గ సభ్యులు సుబ్బిరెడ్డి, వెంకటరెడ్డి, మదుసూదన్‌రెడ్డి, శివనారాయణరెడ్డి, చంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## - ఆడుదాం ఆంధ్రాతో ప్రతిభకు పురస్కారం

**- వైసీపీ యువజన విభాగం నేతలు శ్రీకాంత్, ఆదిత్య, ఉమర్, సమర్‌నాత్**

కడప కార్పొరేషన్, డిసెంబరు 24, ప్రభాతవార్త: జగన్ ప్రభుత్వం చేపట్టబోతున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో యువతలో దాగిన ప్రతిభకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఒలంపిక్ అసోసియేషన్ మెంబర్ సమరనాథ్‌రెడ్డి, వైసీపీ యువజన విభాగం కడప జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, నగర అధ్యక్షులు దేవిరెడ్డి ఆదిత్య, యువ నేతు ఉమర్, అక్షయరెడ్డి, షఫీలు అన్నారు. కడప నగరంలోని ఇండోర్ స్టేడియం నుంచి కోటిరెడ్డి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పసుపులేటి దత్తసాయి, కార్పొరేటర్ సూర్యనారాయణ, 9వ డివిజన్ వైకాపా ఇన్‌ఛార్జి కిరణ్, క్రీడాకారులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




## ప్రభువు దీవెనలతో నియోజకవర్గ ప్రజలు ఆనందంగా ఉండాలి



జమ్మలమడుగు, డిసెంబరు 25, ప్రభాతవార్త: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని టౌన్ చర్చిలో క్రైస్తవ సోదరులతో కలిసి జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి ఏసుక్రీస్తు ఇచ్చిన శాంతి సందేశం ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవడానికి తద్వారా న జీవితాన్ని మంచి నడవడికతో సాగించడానికి ఎంతో తోడ్పడుతుందన్నారు. ప్రజలకు ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. టౌన్ చర్చి పాస్టర్ భూపేష్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, తెదేపా క్రైస్తవ సోదరులు, ప్రజలు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సంస్థల రాకతో
## స్థానిక వస్త్ర వ్యాపారుల జీవితాలు చిన్నా భిన్నం
## సీఎం జగన్‌తో మొరపెట్టుకున్న వ్యాపారులు

**సానుకూలంగా స్పందించిన సీఎం జగన్ చర్యలు తీసుకోవాలని ఎంపి అవినాష్‌రెడ్డికి ఆదేశం**

ప్రొద్దుటూరు డిసెంబర్ 25, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు పట్టణంలో కార్పొరేట్ వ్యవస్థల రాకతో స్థానిక వస్త్ర వ్యాపారుల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయని ఆదివారం సీఎం జగన్ దృష్టికి తెచ్చినట్లు స్థానిక వస్త్ర వ్యాపారుల సంఘంసభ్యులు తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో సుమారు 600స్థానిక వస్త్ర దుకాణాలు ఉన్నాయని, ప్రత్యక్షంగా పరోక్షంగా8000మంది జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల ఒక కార్పొరేట్ సంస్థ రావడంతో స్థానిక వస్త్ర దుకాణాలలో వ్యాపారాలు జరగక రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వివేకానంద క్లాత్‌మర్చంట్ వైస్‌ప్రెసిడెంట్ ఉండేల శివశంకర్‌రెడ్డి, రామచంద్ర యాదవ్, చీమల రాజశేఖర్‌రెడ్డి, మచ్చా శంకరయ్య, ఎస్.బాలాజి, డి.నాగేష్, హరి, రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.



## 28 నుంచి వికసిత భారత్ సంకల్పయాత్ర
## బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్

నందలూరు, డిసెంబరు 25 ప్రభాతవార్త

అటల్ బిహారి వాజ్‌పేయి 99వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన సుపరిపాలన నినాదంతో నరేంద్రమోడి పాలనలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతి పంచాయతికి ఇస్తొన్న నిధులు పేద, సామాన్య ప్రజల కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలతో ప్రతి పంచాయతిలో డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయడం జరగాలని బిజెపి రాజంపేట నియోజకవర్గ కోకన్వీనర్ అరిగె రాంబబు కోరారు. అదేవిధంగా నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతిలో బిజెపి జెండాను రాష్ట నాయకులు పోతుగుంట రమేష్‌నాయుడు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు షబ్బీర్‌అహ్మద్, రామజగదీష్, స్వామి, పోతురాజు మస్తానయ్య, సునీతవర్మ, నరేంద్రరాజు, విఠల్‌స్వామి, చుక్క శ్రీనివాస్, గెలివి శివశంకర్‌శెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## మైదుకూరులో వివాహ వేడుకల్లో పాల్గొన్న సియం

మైదుకూరు డిసెంబరు 25,ప్రభాతవార్త : మైదుకూరులో జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ మధీన దస్తగిరీ కుమారుడు,కుమార్తెల వివాహ వేడుకల్లో సోమవారం సియం జగన్మోహన్ రెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు,ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి,ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా,ఎంపి అవినాష్ రెడ్డి,నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి,స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## ఆడుదాం ఆంధ్ర విజయవంతం చేయండి - ఎంపీడీవో శంకరయ్య

బి.కొత్తకోట, డిసెంబరు 25, ప్రభాతవార్త: బి.కొత్తకోట మండలంలో మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర ప్రారంభ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు విజయవంతం చేయాలని ఎంపీడీవో శంకరయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జడ్పీటీసీ రామచంద్రయ్యలు లాంఛనంగా ప్రారంభిస్తారని మండలంలోని సచివాలయాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని స్థానికంగా గల ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాల విజయవంతానికి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తమ పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు హాజరయ్యేలా సంబంధిత గృహ సారథులు, వాలంటీర్లు సహకరించాలన్నారు.



## అంగన్వాడీలను అడ్డుకున్న పోలీసులు

మైదుకూరు డిసెంబరు 25,ప్రభాతవార్త : అంగన్వాడీల 14వ రోజు సమ్మె సందర్భంగా సోమవారం సీఎంకు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తున్న అంగన్వాడీలను పోలీసులు అడ్డుకున్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ అంగన్వాడీలను అడ్డుకోవడం, దోబ్బడం దర్మార్గమని ,అలాగె కనీస వేతనం 26వేలు ఇవ్వాలని ,గ్రాట్యుటి 5లక్షల రూపాయలుఇవ్వాలని, ,సిఎం జగన్మోహన్‌రెడ్డికి వినతీపత్రం ఇవ్వడానికి వెళ్తూంటె అడ్డుకోవడం దుర్మార్గమన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు పాల్గొన్నారు.

## షాలోమ్ టౌన్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మైదుకూరు డిసెంబరు 25,ప్రభాతవార్త : మైదుకూరులోని సీఎస్ఐ షాలోమ్ టౌన్ చర్చిలో పాస్టర్ శాంతి స్వరూప్ ఆధ్వర్యంలో ఆదివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, భక్తిగీతాలను ఆలపించారు,దేవుని వాక్యం వినిపించి ఆశీర్వచనీలు అందించారు,



## ఎస్సై ఎస్‌కే రహీముల్లాకు మెకానిక్‌ల సత్కారం

కలికిరి, డిసెంబరు 25, ప్రభాతవార్త: కలికిరి ఎస్సై ఎస్.కె.రహీముల్లాను సోమవారం కలికిరి మండలం నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్‌ల అసోసియేషన్ నాయకులు ఎస్సైని సత్కరించారు. ఆదివారం కలికిరి మండలంలో ఓ ఫంక్షన్ హాలులో రాష్ట్ర నాయకులతో కలికిరి మండల నాయకులు సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశాలకు వాల్మీకిపురం సీఐ కలికిరి ఎస్సైని ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. ఆ సభ విజయవంతమైంది. సోమవారం మర్యాదపూర్వకంగా టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ నాయకులు ఎస్సైని కలిసి సత్కరించి బహుమతిని అందజేశారు. ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుల మెకానిక్‌లకు ఎప్పుడూ పోలీసుల సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్ సంఘం అధ్యక్షుడు ఎస్.చాన్‌బాషా, వైస్‌ప్రెసిడెంట్ జావీద్, సెక్రటరీ గౌస్బబాషా, జాయింట్ సెక్రటరీ రమణ, ఫార్మనల్ ప్రెసిడెంట్ నిషార్ బాషా, నాయకులు మురాసా వలీ, ఖలీల్, తాహిర్‌బాషా, సభ్యులు నూర్ మహ్మద్, ఇర్ఫాన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## దాతల సహకారంతో అభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణం



కలికిరి, డిసెంబరు 25, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ బోడిరెడ్డిగారిపల్లె గ్రామంలో ధర్మకర్త రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ధర్మకర్త రవీంద్రారెడ్డి తమ గ్రామస్థుల సహకారం, దాతల సహకారంతో అభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం కోసం ముందుకు వచ్చారు. ఇప్పటికే కొందరు దాతలు సహకరించడంతో ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు సుమారు రూ.7లక్షలు వరకు ఖర్చు కానుంది. దీంతో రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## నేటి నుంచి ఆడుదాం ఆంధ్ర- ఎంపీడీవో గంగయ్య

కలికిరి, డిసెంబరు 25, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మండలంలో ఈనెల 26 నుంచి ప్రారంభం కానుందని ఎంపీడీవో గంగయ్య పేర్కొన్నారు. మంగళవారం కలికిరి మండలం గుట్టపాలెం, మేడికుర్తి, కలికిరి-3, మహల్ గ్రామాల్లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆ పంచాయతీల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.



## గ్రానైట్ తవ్వకాల లీజును రద్దు చేసి రైతుల ప్రాణాలను కాపాడాలి
## - సీపీఐ రాష్ట్రష సమితి సభ్యులు బుక్కే విశ్వనాథ్ నాయక్

రాయచోటి రూరల్, డిసెంబరు 25, ప్రభాతవార్త: సుండుపల్లె మండలం వీరమనేని పాలెం గ్రామ పంచాయతీ నల్ల మేకలపల్లె నందు మిస్సెస్ ఎస్ఎస్ గ్రానైట్ వారి తవ్వకాలను లీజు రద్దు చేసి రైతుల ప్రాణాలను కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు బుక్కే విశ్వనాథ్ నాయక్ రైతులతో కలిసి లీజు కేటాయించిన ప్రాంతంలో పర్యటించారు. శబ్ధకాలుష్యం, వాయుకాలుష్యంతో ఆ ప్రాంతాల్లో ఉండే పశువులు సైతం అనారోగ్యం పాలై ఇబ్బందులు పడుతున్నాయని ప్రజలకు అసౌకర్యంగా ఉండే లీజును తక్షణమే రద్దు చేయకపోతే పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.



## ఘనంగా భారతరత్న బిఆర్ అంభేద్కర్ జయంతి వేడుకలు



మైదుకూరు డిసెంబరు 25,ప్రభాతవార్త : భారతరత్న శ్రీ అటల్ బిహార్ వాజ్‌పేయి జయంతి వేడుకలు సోమవారం మైదుకూరులో ఘనంగా నిర్వహిం చారు,ఈ కార్యక్రమం బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాచునూరు సబ్బరాయుడు ఆధ్వర్యంలో జరిగింది, అనంతరం ఆయన మాట్లాడుతూ వాజ్‌పెయి గుడ్‌గవ ర్నెన్స్ డే డిసెంబరు 25న నిర్వహించ బడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,చాపాడు మండల కార్యదర్శి గోపాల్ రెడ్డి,బి.పి ప్రతాప్ రెడ్డి,రాజమోహన్ రెడ్డి తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర వెన్నంటే ఉన్న వాలంటీర్లకు సత్కారం

**- టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు**

రాయచోటిరూరల్,డిసెంబరు 25, ప్రభాతవార్త: గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో వెన్నంటి ఉండి పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేసిన రాయచోటి నియోజకవర్గ వాలంటీర్లను టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెదేపా నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు తన కార్యాలయంలో ఘన స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించారు.



## 27న జగనన్నకుచెప్పుదాంకార్యక్రమం

పెద్దమండ్యం డిసెంబర్ 25 ప్రభాతవార్త

ఈనెల27న బుధవారం మండలంలోని ప్రజాపరిషత్ కార్యలయంలో ఉదయం 10గంటలకు నిర్వహిస్తారని ఎంపిడివో శ్రీధర్‌తెలిపారు.ఈకార్యక్రమానికి కలెక్టర్,ఆర్డీలో హాజరౌతారని అన్నారు.మండలంలోని ప్రజలకుఏమైనాసమస్యలుంటే తెలిపి పరిష్కరించుకోవాలని కోరారు. ఈకార్యక్రమానికి మండలస్థాయిఅధికారులు,ప్రజాప్రతినిధులు సచివాలయుద్యోగులు వాలంటీర్లు, ఎంపటీసీలు,జడ్పీటీసి,కోఆప్షన్‌సభ్యులు వార్డుడసభ్యులు అందరూ హాజరుకావాలని కోరారు. మండలంలోని ప్రజలు తమసమ్యలను చెప్పిపరిష్కరించురకోవాలని కోరారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ముద్దనూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి: క్రిస్మస్ పర్వదినం సంధర్భంగా మండలంలోని అన్ని చర్చీలలో సోమవారం క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సీఎస్ఐ, ఎస్పీజి(సీఎస్ఐ)ఆర్ సిఎం, హెబ్రోను, మన్నా, హోసన్న ప్రార్థనా మందిరాల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ఎల్ఎమ్ కాంపౌండ్‌లోని సీఎస్ఐ చర్చిలో పాస్టర్ రెవరెండ్ దేవసహాయం, నాలుగు రోడ్ల రహదారిలోనిఎస్పీజీ(సీఎస్ఐ) చర్చిలో పాస్టర్ రెవరెండ్ సంతోష్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, సంఘస్థులు పాల్గొన్నారు.



## కడప నగరంలో ఘనంగా క్రిస్మస్ పండగ



కడప వైద్యవిభాగం, డిసెంబరు 25, ప్రభాతవార్త: కడప నగరంలోని ఆరోగ్య మాత చర్చిలో క్రిస్మస్ పండగ వేడుకల్లో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.మాధవిరెడ్డిలు పాల్గొన్నారు. క్రిస్టియన్ సోదర సోదరీమణులతో కలిసి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆరోగ్య మాత చరీచ ఫాదర్లతో కలిసి క్రిస్మస్ వేడుకల కేక్ కట్ చేశారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో క్రిస్మస్ పండగ ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రపంచ మానవాళి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఏసు ప్రభువును కోరుకుంటున్నామన్నారు.

## నేను ఏమి తప్పు చేశానని నన్ను తొలగించారో సమాధానం చెప్పాలి

**- టీడీపీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డిపై ఘాటుగా విమర్శించిన మాజీ టీడీపీ సెల్ అధ్యక్షుడు ఇమ్రాన్**

కడప వైద్యవిభాగం, డిసెంబరు 25, ప్రభాతవార్త: నేను ఏమి తప్పు చేశానని నన్ను తొలగించారో సమాధానం చెప్పాలని టీడీపీ మైనార్టీ నగర అధ్యక్షులు ఇమ్రాన్ కడప టీడీపీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డిపై ఘాటుగా విమర్శించారు. సోమవారం కడప నగరంలోని వైఎస్‌ఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నగర అధ్యక్ష పదవి ఇచ్చింది రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చన్నాయుడు, మీరు ఎవరని ధ్వజమెత్తారు. నాలుగున్నర సంవత్సరాలుగా టీడీపీ పార్టీకి ఎవరు పని చేశారన్నారు. నేను టీడీపీ కార్యకర్తను మాత్రమే మీ ఇంటి గుమాస్తాను కాదన్నారు. రాజకీయాల కోసం కడప ఎమ్మెల్యే సీటు గెలవడం కోసం కడప ప్రజలు మీకు కనిపిస్తున్నారా అన్నారు. కేవలం కడప టీడీపీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డికి టీడీపీ ఎమ్మెల్యే టికెట్ కావాలని మీకు జీ హుజూర్ అని పలికితే పార్టీలో ఉంచుతారు. జీ హుజూర్ అని చెప్పకపోతే పార్టీలో నుంచి తొలగిస్తారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు షేక్ బీబీ, ఖదీరూన్, రహ్మత్‌బీ, తెలుగు యువత నూర్ బాషా, ఆసీఫ్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## కృపా కాలనీలో సర్వ మతాల మధ్య క్రిస్మస్ వేడుకలు

కడప వైద్యవిభాగం, డిసెంబరు 25, ప్రభాతవార్త: కడప నగరం 48వ డివిజన్ కృపా కాలనీలో న్యూ నేటీవ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ మహేష్, సిస్టర్ శాంతమ్మల ఆధ్వర్యంలో క్రీస్తు జన్మదిన వేడుకలు అన్ని మతాల వారు కలిసి కట్టుగా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు డివిజన్ ఇన్‌ఛార్జి బంగారు నాగయ్య యాదవ్, క్రిష్ణ స్వామి, బేడ బుడగ జంగం జిల్లా నాయకులు శ్రీరాములు, సమాజ సేవకుడు ఖాజా హుసేన్ హాజరై సర్వ మతాలకు నిలయం కడప అని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిఎపారు. ఈ కార్యక్రమంలో విశావసులు రవితేజ, విమల, శ్రావణి, సమాధానమ్మ, శాంతిరాజు క్రిస్మస్ వేడుకలకు పట్టణ నలుమూలల నుంచి అనేక మంది భక్తులు పాల్గొని పండగ వేడుకల్లో క్రీస్తు ఆశీస్సులు పొందుకున్నారు.



## ఘనంగా బిజెపి సుపరిపాలన దివాస్

ప్రొద్దుటూరు డిసెంబర్ 25, ప్రభాతవార్త: భారత మాజీ ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పేయ్ జయంతిని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సుపరిపాలన దివాస్‌ను ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని బిజెపి పట్టణకార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్రరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సివి జయలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, పరమేశ్వరరావు, చెన్నామోహన్, వెంకటసుబ్బయ్య, జనార్ధన్, ఇటుకల నరసింహ, ప్రకాష్, గౌరిశంకర్, రవి, గురుప్రసాద్, సతీష్‌రెడ్డి, మహమ్మద్‌గౌస్, బోరెడ్డి సుధాకర్‌రెడ్డి, మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**గోల్డెన్ జూబ్లి టౌన్ సిఎస్ఐ చర్చి నందు ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే రాచమల్లు**



ప్రొద్దుటూరు డిసెంబర్ 25, ప్రభాతవార్త: ప్రొద్దుటూరులో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులు ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక హన్నమ్మ హాస్టల్ సమీపంలోని గోల్డెన్ జూబ్లి టౌన్‌సిఎస్ఐ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పాల్గొని పాస్టర్ల ఆశీర్వాదం పొందారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ లోక రక్షకుడు, అపర కరుణామయుడు ఏసుప్రభువు చెప్పిన ప్రవచనాలను ఆయన గుర్తుచేశారు. ప్రేమించడం, క్షమించడం, సేవించడం లాంటి లక్షణాలు కలిగి జీవనం కొనసాగించినవాడే నిజమైన క్రైస్తవుడని తెలిపారు. ప్రతి మనిషిని ప్రేమించేగుణం కలిగి ఉండాలని, శుత్రువుడైనక్షమించే గుణం కలిగి ఉండాలని ప్రతి మనిషికి అండగా ఉంటూ సేవా చేసే గుణం కలిగి ఉన్నప్పుడే యేసుక్రీస్తు ప్రవచనాలు ఆచరించిన వారమవుతామన్నారు. ప్రభువు చెప్పిన ప్రవచణాలను ఆచరించాలని ఆయన తెలిపారు. క్రిస్మస్ సంధర్భంగా క్రైస్తవ సోదరులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదరులకు అవసరమైన స్మశానతోటకు రెండు ఎకరాలు కొనుగోలు చేసి మీకు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సంధర్భంగా క్రైస్తవ సోదరులు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ యేసుప్రభువు ఆయనకు నిత్యం అండగా నిలవాలని ప్రార్ధనలు జరిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసిపిరాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పధకాలను ప్రజలకు వివరించేడమే ప్రధాన లక్ష్యం

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్‌కుమార్ రెడ్డి**

ప్రొద్దుటూరు డిసెంబర్ 25, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడమే సుపరిపాలన దినోత్సవ ప్రధాన లక్ష్యం అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని నేతాజినగర్ బేడబుడగ జంగం కాలనీ, రెండవ మున్సిపల్ వార్డు శ్రీనివాస్‌నగర్ ప్రాంతాలలో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవకార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రవిశంకర్, గురుప్రసాద్, సుధాకర్‌రెడ్డి, నరేంద్ర, విక్రాంత్, హరీష్, రమణయ్య, చలపతిరావు, శివకళ్యాణి, జయలక్ష్మి, శరణ్, రామ్మోహన్‌రెడ్డి, గౌస్, మురళీధర్‌రెడ్డి, ముల్లా అస్మద్ తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయుల పై దురుసుగా ప్రవర్తించిన పోలీసులు

మైదుకూరు రూరల్,డిసెంబర్ 25,ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం లోని మైదుకూరు మున్సిపాలిటీ బద్వేల్ రోడ్డులలో వివాహ కార్యక్రమానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,ఆయన రాక తెలుసుకొని నియోజకవర్గ ప్రజలు ఎంతో ఉత్సాహంగా బద్వేల్ రోడ్డు హెలికాప్టర్ పరిసర ప్రాంతాల్లోనికి వివాహ జరిగే కార్యక్రమం దగ్గర పెద్ద ఎత్తున ప్రజల పై పోలీసులు ఆంక్షలుతో ఇబ్బందులకు గురి చేసినట్లు ప్రజలు వాపొయారు.అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ అన్న నియోజకవర్గ పర్యటనలో కనీసం ప్రజలను పలకరించకపోవడం ఎక్కడ మాటే మంతి లేకపోవడంపై ప్రజలు ఒక విధంగా అసహనం గురయ్యారు.ఎలక్షన్ టైంలో ప్రజలే నా అన్నదమ్ములు అక్క చెల్లెలు అనే నినాదం చేసే జగనన్న నియోజకవర్గ పర్యటనలో ఎక్కడ ఈ మాటలు లేకపోవడం ఎక్కడ సమస్యలపై ఎక్కడ చర్చింకపోవడం పై ప్రజల చర్చించుకుంటున్నారు.అంతేకాకుండా బద్వేల్ రోడ్డు మార్కెట్ దగ్గర నుండి జర్నలిస్టులు జగనన్న కార్యక్రమం పై కవరేజ్ చేయడానికి వచ్చిన వారిపై వెళ్లకుండా అడ్డగించడం ఐడెంటి కార్డులు చూపించిన దురుసగా ప్రవర్తించడం మాట్లాడడం జరిగింది.

సామాన్య ప్రజలు కూడా వారి ప్రవర్తన చూసి ముక్కున వేలు వేసుకున్నారు.మీడియాలో కొంతమందికే ప్రాధాన్యత ఇచ్చి మిగితా వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై చర్చించుకోవడం జరిగింది.





